తీన్‌మార్ స్టెప్పులు.. తెలంగాణ డప్పులు..

వైభవంగా విఘ్నేశ్వరుడి నిమజ్జనాలు

ఖమ్మం : వినాయక విగ్రహ నిమజ్జన సమయంలో హారతి ఇస్తున్న భక్తుడు

ఏ ఊరు చూసినా, ఏ వాడ చూసినా, ఏ గల్లీ చూసినా తీన్‌మార్ స్టెప్పులు.. తెలంగాణ డప్పు దరువుల దృశ్యాలే. వినాయకచవితి సందర్భంగా ఈ నెల 7న కొలువుదీరిన గణనాథుడు తొమ్మిదిరోజులపాటు భక్తుల పూజలందుకున్నాడు. నవరాత్రి వేడుకలు పూర్తికావడంతో నిమజ్జనానికి సిద్ధమయ్యాడు. దీంతో భక్తులందరూ తమ తమ గ్రామాల్లో లంబోదరుడికి సోమవారం ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. గంగ ఒడికి చేర్చి వీడ్కోలు పలికారు. ఖమ్మం పరిసర ప్రాంతాల్లోని భక్తులు ఇన్నాళ్లు తాము పూజించిన గణనాథులను మున్నేటిలో, కూసుమంచి సమీప భక్తులు పాలేరులో నిమజ్జనం చేశారు. మిగతా ప్రాంతాల భక్తులు తమ సమీప ప్రాంతాల్లోని చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు. ఈయా నిమజ్జనోత్సవాలను అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఏసీపీ తిరుపతిరెడ్డి పర్యవేక్షించారు. మున్నేటి బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను నిలుపుదల చేశారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

ఖమ్మం : మున్నేటిలో వినాయక విగ్రహాల నిమజ్జనం

ఖమ్మం : శ్రీనివాస నగర్‌లో..

కూసుమంచిలో గణేశ్ విగ్రహాల ఊరేగింపు

నిమజ్జనాన్ని పర్యవేక్షణ చేస్తున్న అధికారులు

ముదిగొండ : వినాయకుడి శోభాయాత్ర

ఖమ్మంలో చిన్నారుల కేరింతలు

ఖమ్మం : తీన్‌మార్ స్టెప్పులు

తిరుమలాయపాలెం : ఏలువారిగూడెంలో..

ఖమ్మం రూరల్ : అధికారులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

చింతకాని : ప్రొద్దుటూరులో లక్ష్మీపూజ నిర్వహిస్తున్న మహిళలు

కొణిజర్ల: గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

సత్తుపల్లిటౌన్: కళాకారుల ప్రదర్శనల మధ్య గణనాథుడి ఊరేగింపు

వేంసూరు: పూజలు చేస్తున్న మట్టా దయానంద్

ఖమ్మం రూరల్ : నాయుడుపేట వద్ద నిమజ్జనం

రఘునాథపాలెం : పాండురంగాపురంలో గణేశుడి ఊరేగింపు

ఖమ్మం ఎడ్యుకేషన్ : అమెరికాలోని టెక్సాస్‌లో డాలర్లతో వినాయకుడిని అలంకరించిన ఖమ్మంవాసులు

వైరాటౌన్: వినాయక నిమజ్జనంలో జైపాల్

సత్తుపల్లి: లడ్డూతో మున్సిపల్ చైర్మన్

ఎర్రుపాలెం : అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై

మధిర రూరల్ : అన్నదానాన్ని ప్రారంభిస్తున్న సీఐ

ప్రతి ఒక్కరూ భక్తి భావం కల్గి ఉండాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి, సెప్టెంబర్ 16: ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను సోమవారం ఆయన సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొని అన్నదానాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

'పోర్టబిలిటీ' రేషన్ అప్రూవల్
– 'నమస్తే' కథనానికి స్పందన

రఘునాథపాలెం, సెప్టెంబర్ 16 : రేషన్‌డీలర్లలో సెప్టెంబర్ నెల 'పోర్టబిలిటీ' రేషన్ సందిగ్ధతకు పుల్‌స్టాప్ పడింది. సెప్టెంబర్ నెల డీలర్లు పెట్టుకున్న పోర్టబిలిటీ రిక్వెస్ట్‌ను జిల్లా పౌరసరఫరా అధికారి అప్రూవల్ ఇచ్చారు. పోర్టబిలిటీ రేషన్ విషయంలో డీలర్లు పడుతున్న ఇబ్బందులపై 'నమస్తే తెలంగాణ' సోమవారం 'రేషన్ పోర్టబిలిటీ లేనట్టేనా..?' పేరుతో ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. డీలర్లు పెట్టుకున్న అదనపు రేషన్ సరఫరా లేకుంటే లబ్ధిదారుల నుంచి తలెత్తే ఇబ్బందులను వివరిస్తూ కథనంలో పేర్కొంది. దీనిపై స్పందించిన జిల్లా పౌరసరఫరాల అధికారి సెప్టెంబర్ నెల పోర్టబిలిటీ రేషన్‌కు అప్రూవల్ ఇచ్చారు. దీంతో డీలర్లలో నెలకొన్న ఆందోళనకు పరిష్కారం లభించినట్లైంది.

వజీరుద్దీన్ మృతిని నివాళి

నివాళి అర్పిస్తున్న వర్తకసంఘం వ్యాపారులు

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 16 : క్రమశిక్షణకు మారుపేరుగా ముద్ర పడిన వజీరుద్దీన్ మృతిచెందడం అత్యంత బాధాకరమని ఖమ్మం ఏఎంసీ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం గుండెపోటుతో మృతిచెందిన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అసిస్టెంట్ సెక్రటరీ వజీరుద్దీన్ మృతదేహాన్ని సోమవారం ఖమ్మం నగరంలోని శ్రీనివాసనగర్‌లో ఉన్న అతడి స్వగృహంలో మార్కెట్ కమిటీ అధికారులు టీ కిరణ్‌కుమార్, వీరాంజనేయులు, నరేష్ ఇతర అధికారులు, ఉద్యోగులతో కలిసి సందర్శించారు. మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. వారితోపాటు ఖమ్మం వర్తకసంఘం ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు సోమ నరేష్, మన్నెం కృష్ణ, దిగుమతిశాఖ కార్యదర్శి ముత్యం ఉప్పల్‌రావు, మల్లెల అప్పారావుతో కలిసి మృతదేహాన్ని సందర్శించారు. నివాళి అర్పించిన వారిలో టీఎన్‌జీఓస్ నాయుడు అజ్జల్‌హాసన్‌తోపాటు వర్తకసంఘం పరిధిలోని ఆయా శాఖల బాధ్యులు, వ్యాపారులు ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్టులదే

కొణిజర్ల : మాట్లాడుతున్న పోటు ప్రసాద్

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 16: భూమి, భుక్తిం, పేద ప్రజల విముక్తి కోసం విరోచితంగా పోరాడి నాలుగు వేల ప్రాణాలను బలి తీసుకున్న రోజు సెప్టెంబర్ 17 విలీనం, విమోచనం కాదని ముమ్మాటికి విద్రోహదినమే అని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సత్తుపల్లిలోని నీలం రామచంద్రయ్యభవన్‌లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. భూస్వామ్య రాచరిక బానిసత్వం కోసం సాగించే విరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని, మట్టి మనుషుల పోరాటమని, దొరల గడీల బానిసత్వంపై ఎక్కు పెట్టిన పోరాటమన్నారు. కే రవి, ఎ వెంకన్న, బీరెల్లి లాజర్, అమర్లపూడి శరత్, పరిమళ పుల్లారావు, మల్యాద్రి, కాటినేని శ్రీనివాస్, దుంప రాగవులు, అలివేలు కిశోర్ పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్16: భూమి, భుక్తి, విముక్తి కోసం, దున్నేవాడికే భూమి కావాలని సాగిన మహాయాత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టులదేనని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం సత్తుపల్లి మండలంలో జరిగిన సాయుధ పోరాట సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ పోరాటం కమ్యునిస్టు పార్టీదేనని, దీనిని వక్రీకరించడం కోసం కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని, వారికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. దండు ఆదినారాయణ, ఎర్ర బాబు, జమ్ముల జితేందర్‌రెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, ఏపూరి లతాదేవి, ఏనుగు వెంకటేశ్వరరావు, సీతామహాలక్ష్మి, తాటి నిర్మల, తడికమల్ల యోగు, నిమ్మటూరి రామకృష్ణ, రామాంజనేయులు, గాదె లక్ష్మీనారాయణ, శివరామకృష్ణ, శ్రావణ్‌కుమర్, ఇటుకల రామకృష్ణ, ఎస్.కే.రంజాన్‌బీ, హమీద్ పాల్గొన్నారు.

కొణిజర్ల, సెప్టెంబర్16: నైజాం రాచరిక పాలన నుంచి ప్రజలకు విముక్తి చేస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా వేలాది ఎకరాలు భూమి పేదలకు అందించిన ఘనత తెలంగాణ త్యాగ వీరులదేనని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమర వీరుల వారోత్సవాల సందర్భంగా తనికెళ్ల, కొణిజర్లలో గడల సీతారామయ్య, దొండపాటి వెంకయ్య స్థూపాల వద్ద నివాళి అర్పించారు. జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎర్రబాబు, దొండపాటి రమేష్, రామాంజనేయులు, రమేష్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

మతోన్మాదం దేశానికి ప్రమాదకరం

బోనకల్లు/ ఎర్రుపాలెం, సెప్టెంబర్ 16: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలు దేశ ప్రజలకు ప్రమాదకరమని సీపీఎం నాయకుడు పొన్నం వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. బోనకల్లు మండలంలోని చిరునోముల మాజీ ఎంపీటీసీ నిమ్మతోట ఖాన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతులందరికీ రూ.2 లక్షల రుణ మాఫీ చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారని, కానీ అనేక గ్రామాల్లో రుణమాఫీ కాని రైతులు ఎంతోమంది ఉన్నారని అన్నారు. అనంతరం చిరునోముల నూతన శాఖను ఎన్నుకున్నారు. ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో జరిగిన సీపీఎం సమావేశంలో ఆ పార్టీ నాయకుడు దివ్వెల వీరయ్య మాట్లాడారు.

ఉద్యమాలను బలోపేతం చేయాలి

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 16: ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారానే మహిళలకు సమానత్వంతోపాటు రక్షణ ఉంటుందని పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ బాలికల కన్వీనర్ లక్ష్మి అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలికల ఎస్సీ హాస్టల్‌లో నిర్వహించిన 50 వసంతాల స్వర్ణోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె ప్రసంగించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ఉద్యమాలు కొనసాగించింది పీడీఎస్‌యూ అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మమత, యశ్వంత్, అనూష, స్పందన, లేఖ్య, శైలజ పాల్గొన్నారు.

చింతకానిలో చోరీ

చింతకాని, సెప్టెంబర్ 16: నాలుగు రోజుల క్రితం జరిగిన చోరీ ఘటనపై చింతకాని పోలీస్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. చింతకానికి చెందిన పొనుగోటి సైదమ్మ దినసరి కూలీ. ఆమె ఖమ్మంలో భవన నిర్మాణ పనులకు వెళ్తోంది. ఇటీవల తన ఇంట్లో చోరీ జరిగిన విషయాన్ని సోమవారం ఆమె గుర్తించింది. రూ.30 వేల విలువైన బంగారు ఆభరణాలు అపహరణకు గుయ్యాయని చింతకాని పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్సై నాగుల్ మీరా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

చింతకాని, సెప్టెంబర్ 16: మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన టీ.రంగయ్యపై కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. అదే గ్రామానికి చెందిన నూకల నాగేశ్వరరావు దగ్గర ఉన్న బకాయి విషయంలో జరిగిన గొడవలో నూకల నాగేశ్వరరావును, అతడి భార్యను టీ.రంగయ్య చేతులతో కొట్టాడు. దీంతో నూకల నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు ఎస్సై షేక్ నాగుల్ మీరా కేసు నమోదు చేశారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు

వేంసూరు, సెప్టెంబర్16: వేంసూరు పీహెచ్‌సీ పరిధిలోని కొత్తూరు, మర్లపాడు గ్రామాల్లో సోమవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. వైద్యులు 59 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు పల్లవి, ఆరోగ్య సహాయకులు కృష్ణవేణి, అరుణ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంసూరు, సెప్టెంబర్16: మండలంలోని బీరాపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు మంగళవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

చికిత్స పొందుతూ హోంగార్డ్ మృతి

కారేపల్లి,సెప్టెంబర్ 16: ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం హోంగార్డు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మాదారం గ్రామంలో నివాసముంటున్న భూక్యా చందర్ (40) ఖమ్మం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 15వ తేదీన మాదారం నుంచి తన బైక్‌పై ఖమ్మం వస్తుండగా చీమలవారిగూడెం సమీపంలో అదుపుతప్పి కిందపడ్డాడు. ప్రమాదంలో చందర్ తలకు బలమైన గాయం కావడంతో స్థానికుల సహకారంతో 108ద్వారా ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో సోమవారం మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. మృతుడి బావమరిది గుగులోత్ తావుర్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఏఎస్సై రాజకుమారి తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కొణిజర్ల, సెప్టెంబర్16: సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను సోమవారం డీసీసీ ఉమెన్స్ సెక్రటరీ ధర్మసోతు సౌందర్య మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన నవ్య, చిన్నం నాగమణి, భూక్యా శాంతికి అందజేశారు.

తాళ్లపెంటలో పారిశుధ్య పనులు

పెనుబల్లి, సెప్టెంబర్16: మండలంలోని తాళ్లపెంటలో సోమవారం పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామపురవీధుల్లో చెత్త చెదారం తొలగించి నీటిగుంటల్లో, నీరు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్ చల్లించారు. వైద్య, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాల అమలు చేయాలి

పెనుబల్లి, సెప్టెంబర్ 16: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని భవనపాలెంలో సీపీఎం గ్రామ మహాసభలను సోమవారం నిర్వహించారు. తొలుత సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి నివాళి అర్పించారు. అనంతరం మండలపాడు గ్రామశాఖ కార్యదర్శిగా నంబూరి రామ్మూర్తి, సహాయ కార్యదర్శిగా నాగా బాలకృష్ణ, సభ్యులను ఎన్నుకున్నారు. తిరుపతిరావు, సత్యం, అప్పారావు, ప్రసాద్, చిరంజీవి, కృష్ణయ్య, వెంకటేశ్వరరావు, వెంకటరామయ్య, వెంకన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

రూ.10 వేల ఆర్థిక సాయం

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 16: కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పిలుపు మేరకు మండలంలోని దమ్మాయిగూడెం అంగన్‌వాడీ టీచర్ ఉండేటి నాగేంద్ర, ఉపేందర్ దంపతులు.. వరద బాధితులకు రూ.10,116 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కు సోమవారం అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

సత్తుపల్లి, సెప్టెంబర్16: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ యువకుడిని ఆర్టీసీ బస్సు ఢీకొని మృతిచెందిన ఘటన సోమవారం మండలంలోని కిష్టారంలో చోటు చేసుకుంది. మండలంలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన తాటి శ్రీరామ్ తాళ్లమడలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ఖమ్మం నుంచి సత్తుపల్లి వస్తున్న ఆర్టీసీ బస్సు కిష్టారం వై–జంక్షన్ సమీపంలో ఢీకొనడంతో శ్రీరామ్ అక్కడికక్కడే మృతిచెందాడు. శ్రీరామ్ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

టేకుచెట్లు నరికివేత

రఘునాథపాలెం, సెప్టెంబర్ 16 : టేకుచెట్లను అక్రమంగా నరికివేసిన ఘటన మండల కేంద్రం రఘునాథపాలెంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు ఫారెస్ట్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకునే సమయానికి దుండగులు పరారయ్యారు. వివరాల్లోకెళ్తే.. రఘునాథపాలెం రెవెన్యూ సర్వే నెంబర్ 20లోని కోర్టు వివాదంలో ఉన్న భూమిలో వేసిన టేకుచెట్లను ముచ్చర్ల ప్రాంతానికి చెందిన అప్పం పిచ్చయ్య అనే వ్యక్తి అక్రమంగా నరికివేస్తుండడంతో స్థానికులు గుర్తించి నిలదీశారు. వారు వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో ఫారెస్ట్ ఆఫీసర్ జ్యోతి సిబ్బందితో కలిసి ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అప్పటికే పిచ్చయ్య పరారయ్యాడు. నరికిన చెట్లను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.

ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

అన్నదానం చేస్తున్న ముస్లిం ఐక్య సంఘం సభ్యులు

మధిర, సెప్టెంబర్ 16: మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో మధిరలోని ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యుడు మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ.. ప్రవక్త మార్గంలో ముందుకు సాగుతూ అభాగ్యులకు ఎల్లప్పుడూ సాయం అందించడంలో తమ సంఘం ముందుంటుందని అన్నారు. సంఘం నియోజకవర్గ బాధ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధంకావాలి

ఖమ్మం, సెప్టెంబర్ 16 : ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలే శరణ్యమని, ఆర్టీసీ కార్మికసంఘాలను ఐక్యం చేయడమే స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ధ్యేయమని రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి అన్నారు. సోమవారం ఖమ్మంలోని సీహెచ్‌వీ రామయ్య స్మారక భవనం వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ అనుబంధం) 46వ ఆవిర్భావదిన వేడుకలు ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎర్రశెట్టి వెంకటేశ్వర్లు, పగిళ్ళపల్లి నరసింహారావు , గుగ్గిళ్ల రోశయ్య, శ్యాంసుందర్, రాము, శ్రీను, నాగిరెడ్డి పాల్గొన్నారు.

'ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయం'

మధిర, సెప్టెంబర్ 16: ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ సంఘం పనిచేస్తోందని టీజీఎస్ఆర్‌టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు తల్లపురెడ్డి చిన నరసింహారెడ్డి, జే.పద్మావతి అన్నారు. తమ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మధిరలోని వారి సంఘం కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సంఘం జెండాను వారు ఆవిష్కరించి మాట్లాడారు.

మైనర్‌పై లైంగికదాడికి యత్నించిన వృద్ధుడు

పెనుబల్లి, సెప్టెంబర్16: మైనర్‌పై ఓ వృద్ధుడు లైంగికదాడి యత్నానికి పాల్పడిన ఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. మండలంలోని ఓ గ్రామంలో బాలిక స్కూల్‌కు వెళ్లి వస్తుండగా అదే గ్రామానికి చెందిన బడేమియా అనే (60) బాలికను ఇంటికి పిలిచి మాయమాటలు చెప్పి లైంగికదాడికి పాల్పడుతుండగా బాలిక నాయనమ్మ గమనించి కేకలు వేయడంతో వృద్ధుడు పారిపోయాడు. ఈ ఘటనపై బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకొని పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద సోమవారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. బాలికపై లైంగికదాడికి యత్నించిన బడేమియాకు బాలిక బంధువులు దేహశుద్ధి చేశారు.